



శ్రావణమేఘాలు వయ్యారంగా ఆడుకుంటున్నాయి. వాతావరణం ఆహ్లాదకరంగా ఉన్నది. ఏచెట్టుచూసినా నిండుగా నవ్వుకుంటున్నది. ఏ లత చూసినా ఉల్లాసంతో వూగిపోతున్నది. పచ్చని పైరులు కర్షకుల మనసులో మధురభావనలు కలిగిస్తున్నాయి...అందమైన ఆలోచనలు భవిష్యత్తును సుఖంగా ఊహించుకుంటున్నాయి...

పంటకాలువలు నీరెండలో బంగారు బాటల్లో ఉన్నాయి. పెద్ద పెద్ద కాలువలు కర్తవ్య పాలనలో ఉరకలు వేస్తూ సాగుతున్నాయి..ప్రకృతి అందాల్ని తిలకిస్తూ పక్షులు గుంపులు గుంపులుగా పాటలు పాడుకుంటూ విహరిస్తున్నాయి. ఏదో మధుర సంగీతమే ప్రకృతి వినిపిస్తున్నట్లు ప్రతివారూ మంత్రముగ్ధులై తన్మయత్వంతో కూనిరాగాలు తీస్తూ తమ్ము తామే మరచి పనులు చేసుకు పోతున్నారు.

రాజు తన కొత్త పడవకు పసుపు కుంకుమ పూసి, పూలదండ వేసి కొబ్బరికాయ కొట్టాడు. అతని మనస్సు జన్మ తరించినంత ఆనందోద్వేగంతో ఊగిపోతున్నది ... ఎన్నాళ్ళుగానో కనిన కల నిజమైనంత నిజం అతని మోములో కదులుతున్నది...గొంతెత్తి పాడుతూ నలు దిక్కులా పరికిస్తున్నాడు...

ఆ ఒడ్డు చేరుస్తనే
చిన్నదాన
అందాల పడవ చేస్తినే ॥ఆ ఒడ్డు॥
ఏటిలోన దిగి నీవు
ఒంటరిగా పోతుంటే
గుండియలో బాదేదో
భయమునె రగిలించెనే ॥ఆ ఒడ్డు॥
కెరటాల తాకిడిలో
కదలి నీవు పోతుంటే
నా మనసును ఎవరో పట్టి
లాగినయటు లైనాదె ॥ఆ ఒడ్డు॥
ఒకనాటి తొలి సందెనగ
ట్టొరవిపోవు ఒరవడిలో
కాలుజారి నవ్విట్టులు
కొత్త పడవ జేయిస్తిని ॥ఆ ఒడ్డు॥
మల్లిపూవులాంటి నిన్ను
మరల ఏట దిగనీయను
అబ్బురంగ ఈ ఒడ్డుకు
ఆ ఒడ్డుకు చేరుస్తనె ॥ఆ ఒడ్డు॥

పాటకు పరవశమై కరిగిపోయినట్లు ఓ మబ్బు కన్నెతుంపర కురిపించింది. రాజు ఒడలు పులకరించింది...తన మల్లి వచ్చిందని నలువైపులా ఆశగా చూశాడు, అతనికి క్షణం ఒక యుగంగా కనిపిస్తూంది...తనమల్లికోసమే తాని పడవచేశాడు. మల్లెకు ఈ విషయం తెలిసి ఎంత సంబర పడిపోతుందో...ఇంతవరకు మాటమాత్రంగా నయినా తెలియని మల్లి తన కోసం అంతకంటె ఊరికోసం ఇంతకష్టపడి పడవ చేసిన రాజును ఎలా అభినంది

షుందో...మాటలు దొరకుతాయా.. లేక చూపులతోనే చెబుతుందో... లేక చెప్పలేక మనసులోనే వదిల పరచుకుంటుందో...ఆ క్షణంకోసం ఎదురు చూస్తున్నాడు రాజా. లేక తన మనసు అర్థంచేసుకోలేక తేలిగ్గా తీసుకుంటుందేమో. అమ్మో...నిజంగా అలా జరిగితే తాను భరించగలడా ??? అంతమనసు లేనిదా మల్లి? పాడు మనసు ... చెడును ఆలోచించడంలో తనదే పైచేయి అంటుంది...

దినకరుడు పయోధాంగణం పరసాలకు సిగ్గుపోయి మొహం ముడుసుకొని తప్పించుకోబోయి తప్పించుకోలేకుండా ఉన్నాడు. మధ్యమధ్య వచ్చి వెళ్లే వచ్చి మాయమయ్యే సూర్యకిరణాలకు పాల సముద్రంలోని శేషపాన్పులా తళుకు లీనుతున్న తన పడవను కళ్లార్పకుండా చూసుకొని మురిసిపోతూ మల్లెకొరకు సలువైపులా అలగా, ఆతృతగా చూస్తున్నాడు రాజా. గుండెల్లో ఏదో గుబులు. అనిర్వచనీయమైనభావాలు ఉక్కిరిబిక్కిరవుతున్నాయి. ఏమయినా ఎన్నో రాజ్యాలను జయించినంత విజయోత్సాహం రాజులో ద్యోతకమవుతున్నదీ ఈరోజు. ఈ క్షణం కొరకు తాను పడిన శ్రమ, పడినకష్టం ఎంతచెప్పినా తరగనిది. వేళకి తిండీ తినక, సరిగ్గా నిద్రపోక, రేయింబవళ్ళు శ్రమించి సాధించిన ఈ పడవ నిజంగా గర్వకారణం. మల్లెమీద ఉండే అభిమానమే తననీ ప్రయత్నానికి పురి కొల్పింది.

ఆ ఏరు చాలా ప్రమాదకరమైనది. ఏ క్షణాన విరుచుకు పడుతుందో చెప్పలేము. చూస్తూండగానే మరుగులు కక్కుతూ పిడుగు పాటులా ముంచేస్తుంది...ఆ సమయంలో ఏరు దాటుతున్నవారు తప్పించుకోవడమంటే మరో జన్మ ఎత్తడమే అవుతుంది. గజ ఈతగాడు కూడా కాళ్లూచేతులూ తేలవేసి అలకుడై వరదపాలు కావలసిందే. ప్రతి సంవత్సరమూ ఇలాంటి ప్రమాదాలు జరుగుతూనే ఉంటాయి...మనుషులో, పశువులో ఆ ప్రమాదాలకి గురి అవుతూనే ఉన్నారు. రాజా ఇవన్నీ చూస్తూనే ఉన్నాడు. ఆ ఏరు ప్రమాదాన్ని ఎందుకు అరికట్టలేకపోతున్నారో అతని ఆలోచనలకు అందని విషయమైంది. తన ఊరువారు ఆ ఏరు దాటి వెళ్లాలి. ప్రతిపనికి తన ప్రాణంగా అనిపించే మల్లె రోజూ ఆ ఏరు దాటి వెళ్ళడం అతనికి ఎంతో బాధను కలిగిస్తున్నది. "రోజూ ఇలా నీళ్ళలో దిగి వెళ్ళడం ఏమీ బాగా లేదు." రాజా ఒకరోజు మల్లెతో అన్నాడు,

"అయితే మరెలా వెళ్ళుకుంటావు..."మల్లి నవ్వింది.

రాజా బుర్రగోక్కున్నాడు "అవును రెక్కాడితే గాని డొక్కాడని బ్రతుకులేమి చేయాలి...సర్కారేమయినా చేస్తే బావుండును... అయినా ఈచిన్న ఊరు ఎవరికి పట్టింది.... వుంటే ఏం పోతేఏం ?

"అంతంత విషయాలు మనకెందుకులే...మన బ్రతుకులింతే... ఎలా పుట్టామో ఎలా బ్రతుకుతామో, ఎలా చస్తామో మన రాత ఎలా వుంటే ఆలా జరిగిద్ది..." మల్లి అన్నది.

"అలా అనకు మల్లీ. మనకు ఏ ప్రమాదం రాకుండా మనం చూసుకోవాలి. చిన్నా పెద్దా అందరం రోజూ ఈ ఏరు దాటందే పని జరగదు గందా. ప్రాణాలను అరచేతిలో పెట్టుకొని దినదిన గండంగా బ్రతుకులు సాగించాల్సిందేనా... అదేం కుదరదు." రాజా ఆవేశంగా అన్నాడు. మల్లిని ఆపాదమస్తకం కళ్ళింతచేసి చూసి "మల్లీ! నిజంగా నా మనస్సు చెప్పొద్దూ...నీవు ఏరు దాటుతున్నప్పుడు... మనస్సు కొట్టుకుంటుందనుకో... జోరుగా ఏరున్నప్పుడు నా గుండెలు ఎంత తల్లడిల్లుతాయనుకున్నావ్..." అన్నాడు.

"ఎందుకంత దిగులు. అందరితోపాటు నేనూ"

"మల్లీ"లోయలు ప్రతిధ్వనించేలా అన్నాడు రాజా. "నీవే నా ప్రాణం... నీ కే ప్రమాదమూ జరగ కూడదు. నా ప్రాణం అడ్డు వేసయినా నిన్ను దక్కించుకుంటాను."

"నీ ప్రాణం పోయినాక నేను బ్రతికినందువల్ల నీకు కలిగే ఆనందం ఏముంటుంది. అంత పని చేయకు"మల్లి నవ్వింది. ఆ నవ్వులో తనను అంతగా ఆరాధిస్తున్న ఒక మనిషి వున్నాడనే గర్వం ఉంది.

"మల్లీ... నేను నీకోసమే పుట్టానేమో.."

"భ్రమపడుతున్నావ్ రాజా" మల్లి కన్నుల నీరు తిరింగింది. "నీ మనసు నాకు తెలుసు. నీవు అనుకున్నట్లు జరిగితే నా కంటే అదృష్టవంతురాలు ఈ ప్రపంచంలో వుండదు. అంతటి అదృష్టం నాకు కలుగుతుందా..."

"అలా అనకు మల్లీ అశుభం మాట్లాడకు... మనల్ని ఏ శక్తీ వేరుచేయలేదు...నాకు ఆ విశ్వాసం వుంది." రాజా అజ్ఞాత శక్తి ఏదో తనతో చెప్పిస్తున్నట్లు అన్నాడు.

"ఏమో ... మనం అనుకున్నట్లు జరిగినా ఆనందం పరిపూర్ణంగా దొరకదేమో...ఏదో సంఘర్షణ ఉండాలి. అందుకే ఇన్ని అవాంతరాలు నా దృష్టికి కనిపిస్తున్నాయేమో..."

"ఏమిటీ ఏవేవో మాట్లాడుతున్నావు మల్లీ... అలా జరగడానికి వీల్లేదు.. రాజా ఆవేశంగా అన్నాడు.

"వాళ్ళ ముందు మనమేం ఆగగలం... వారన్నది శాసనం... నా మనసు నిశ్చయమయింది... నీకింకా తెలియదన్నమాట ..." మల్లి గొంతు పూడిపోయింది - కళ్ళ నీరు తిరిగింది.

"మల్లీ..." అక్కున చేర్చుకున్నాడు "నిజంగానే... నీకు ఇష్టమయిందా... ఎవరితో? నాకు ఏమాత్రం తెలియదే ... నాకేం తక్కువ...నేను తగనా ?" రాజా మాటలు తడబడుతున్నాయి.

"కాదని ఎవరన్నారు ... వాళ్ళకెదురు చెప్పి మనం ప్రాణాలతో ఉండగలమా... నాసంగతేమో గానీ నిన్ను మాత్రం..." మల్లి బావురుమంది.

"నేను భయపడను... వాళ్ళ అంతు తేలుస్తాను...."

"ఆవేశంతో పనులు కావు..."

"అయితే ఎక్కడికయినా పోదాం పద ... విశాల ప్రపంచంలో ఎక్కడయినా బ్రతకగలం..." రాజా మల్లి రెండు భుజాలు పట్టుకొని ఊపాడు.

"చివరికి పారిపోదామంటావు ... లేచిపోయారనే మచ్చను తెచ్చుకుందామంటావ్... నిలబడ గలిగితే ధైర్యంగా నిలబడగలగాలి... వాళ్ళెదుటే మన లక్ష్యం నెరవేరేట్టు చేసుకోవాలి. పిరికిపందలా పారిపోతూ పోతే దీనికంతు ఉండదు. జీవితంలో చివరికి మిగిలేది మనకు ఓటమి...



అలాంటి ఆలోచనలు చేయకు. ధైర్యంగా తెలివిగా మన లక్ష్యం సాధించుకోవాలి... నీకు విలువనిచ్చి వీళ్ళరికి అడ్డుగా వారంత వారు తొలగేట్లుగా ఉండాలి... నీ మాటకు విలువ పెరగాలి...ఊళ్లో అందరూ రాజు గొప్పతనాన్ని వేనోళ్ళ పొగడాలి.. నేను వినాలి. అలాంటి పనిచేసి చూపించి అందరి మెప్పుపొందు ... అప్పుడు మల్లి నీ గుండెల్లో హాయిగా నిద్రపోతుంది ..."

మల్లి మాటలు నిజమే ననిపించాయి. నిట్టూర్పు 'ఏమి చేయాలో నీవే చెప్పు మల్లీ ... బుర్ర గోక్కుంటూ అడిగాడు రాజు ... "నీవు చెప్పినట్లు అంతవాడ్ని కావాలంటే నా తరమవుతుందా. తని భయం .... సాధించినా మరొకరు దోచుకుంటే..."

చివరకి ఏం జరిగినా విజయం మనదే... అప్పుడు ఎలాంటి అవాంతరంవచ్చినా మనకు వరంలాగానె పరిణమిస్తుంది ..." మల్లి అంది. "సరే వస్తా... ఇప్పటికే ఆలస్యమైంది..." మల్లి నీటిలో అడుగుపెట్టింది. కొంగు పైకి లాక్కుంటూ వెళుతున్నది.

"జాగ్రత్త నీరు బాగా వచ్చింది..." రాజు అన్నాడు.

"పోనీలే ఎత్తుకెళ్ళి దించరాదూ ... అంత భయంగా వుంటేనూ..." కిలకిలా నవ్వింది మల్లి.

అంత మగవాడూ విలువెల్లా సిగ్గుతో మునిగిపోయాడు "ఛ, ఛో... అవేం మాటలు ..." రాజు అన్నాడు.

ఛ ... మగాడివి, అంత సిగ్గా... అనదాన్ని" మల్లి వళ్ళంతా సిగ్గుతో కందిపోయింది అనడానికి పైకి అన్నదిగానీ ... "ఈ మాత్రానికే ఇదయ్యే వాడివి ... ఏం చేస్తావ్?"

"ఆఁ ... ఏమన్నావ్?" సిగ్గు వొదిలించుకొని చరచరా మల్లిని చేరబోయాడు. అంతకంటే వేగంగా మల్లి ఈదుకుంటూ ఆ ఒడ్డుచేరి కవ్వించే నవ్వు నవ్వుతూ మెలికల్లే తిరిగిపోయింది. రాజు ఆ కవ్వింపుకు తనను తానే మరచాడు. అమాంతం మల్లిని బలమైన చేతులతో ఎత్తి గిరగిరా త్రిప్పేడు. మల్లి కళ్లుమూసుకుని అతని మెడను చుట్టేసుకొని అతని మోము దగ్గరకు తన మొహం చేర్చింది.

"ఇలాగే చచ్చిపోవాలని ఉంది ..." మల్లి మూగగా అంది.

"ఛ అవేం మాటలు...అలాఅయితే నీతోపాటే నేనూ వస్తాను ... రెండు ప్రాణాలు కలసి ఆ పక్షుల్లా స్వేచ్ఛగా విహరించవచ్చు. ఎవరూ మనల్ని భయపెట్టలేరు" రాజు ఎగురుతున్న పక్షుల జంట వైపు చూశాడు.

మల్లి జారి ఇసుకతిన్నెపై వెల్లకిలా పడుకుంది.

"అబ్బ ఎంత అందంగా ఉన్నావ్! తినేయాలనిపిస్తున్నది. ఏమేమో చేయాలనిపిస్తున్నది మల్లీ" రాజు తన వశంలో తాను లేనట్లు మల్లిపై వాలబోయాడు. మల్లి గిలిగిలి కొట్టి "అబ్బ ఎంత ఆశ అగు. తొందర పడతావేం. అయినా ఒకటి అడుగుతాను. నీవు నా అందాన్ని, వంటి బిగువును మాత్రమే కోరుకుంటున్నావన్నమాట. నా కేమయినా అయి ఈ అందం, ఈ బిగువు పోతే నీకు నామీద ఉన్న మనసు విరిగిపోతుందా" మల్లి మాటలు రాజుకు చెంపపెట్టులా తగిలాయి. మల్లి నోటికి చేయి అడ్డుపెట్టి "మల్లీ..." ఏమీ చెప్పలేకపోయాడు.

"నే పోతా ... ఆలస్యమవుతున్నది." లేచి నీల బడి చీరకు, వంటికి అంటుకున్న ఇసుకను దులుపుకొన్నది.

"మల్లీ! నేను మళ్ళీ ఎప్పటికి కనపడతానో!" రాజు అన్నాడు 'నే నొచ్చేలోగా నీకు పెళ్ళి అయిపోతే?"

"ఆ భయం నీకేమి అక్కర్లేదు గానీ, ఎక్కడకు వెళదామనుకుంటున్నావు?" మల్లి ఆశ్చర్యంగా అడిగింది.

"నిన్ను నా దాన్ని చేసుకోవాలి. గొప్పవాడినయి వచ్చి నిన్ను పెళ్ళి చేసుకుంటాను. ఊళ్లో అందరికన్నా గొప్పవాడిని కావాలి." రాజు ఆవేశంగా అన్నాడు.

"ఈ ప్రకృతి సాక్షిగా చెబుతున్నాను ... నీవు వచ్చేవరకు ఎన్ని సంవత్సరాలయినా సరే, లేదా జీవితాంతం...నీకోసం ఎదురు చూస్తూ ఉంటాను. ఎవరితోనూ నా వివాహం జరగకుండా నీకోసమే ఎదురు చూస్తుంటాను...మనకు శుభం జరగాలని ఆశీర్వదించమని ప్రకృతితల్లిని వేడుకొంటున్నాను జాగ్రత్తగా వెళ్ళిరా...మల్లి కళ్ళల్లో నీరు తిరిగింది.

"ఛఁ ఏడుస్తున్నావా..." రాజు కన్నీరు తుడిసి రేగిన జుత్తును సరిచేశాడు.

"ఊఁహూఁ ఏడ్వడంలేదు...ఎందుకు ఏడ్పు... నవ్వుతూనే ఉన్నాను ... నవ్వడానికి ప్రయత్నించింది మల్లి...నాకు చాలా సంతోషంగా ఉంది ... నీవు గొప్పవాడివి...నేను అదృష్టవంతురాల్ని ...

ఎంత ఆపుకుందామనుకున్నా రాజుకు కన్నీరు ఆగలేదు. ఎన్నాళ్ళవుతుందో...నిన్ను చూడకుండా అన్నాళ్ళు ఉండగలనా...

"నీ మనసులోనే ఉన్నాను...నీవు నా మనస్సులోనే ఉన్నావు...ఈ శరీరాలు ఎక్కడవున్నా మన మనస్సులు ఎప్పుడూ కలిసే ఉంటాయి. మల్లి మాటలకు "అవును మల్లీ నీవు అన్నది నిజం...బాహు బంధాల్లో బంధించి ముద్దుల వర్షం కురిపించాడు.

ఆనందమో, పరమానందమో, దుఃఖమో, వియోగ చింతనో ఇద్దరి కళ్ళూ నీటి బుగ్గలైనాయి. కొన్ని క్షణాలు ఆ కన్నీటి కడవల్లో చెదురుతూ కనిపించే తమ తమ రూపాలను రెప్పవాల్చకుండా చూసుకున్నారు

"ఇంతకీ ఏమి చేయాలనుకుంటున్నావు...? మల్లి అడిగింది.

"ఏమిటా ... ఏమి చేయమంటావు ... డబ్బు సంపాదించుకు రానా...?"

"మన ఊరందరికీ పనికివచ్చేట్టు వుండాలి. పదవ సంపాదించు... అందరికి ఎంతగానో సహాయ పడుతుంది. పుణ్యం వస్తుంది...

మల్లి మాటల కడ్డొచ్చి "ఆ పుణ్య ఫలంగా మల్లి నాదవుతుంది....." రాజు అన్నాడు "కాదు రాజే నా వాడవుతాడు..." మల్లి నవ్వింది.

చక్కటి ఆలోచన. నీవు చెప్పినట్టే చేస్తాను... ఎంత డబ్బయినాసరే...వంటిని కరిగించి పోస్తాను. ఆ అందాల పడవలో రాజా, రాణీ ... వెన్నెల రాత్రులు చంద్రుడు తొంగి తొంగి చూస్తుంటే సిగ్గుపడిపోయే మల్లి మొహంలో మొహంపెట్టి గిలి

# ఎండలో బస్టాండులో

పైన ఎండ మండుతోంది
బస్‌టాప్ మండిపోతున్నది
టాప్‌పైన కుర్రవాడి
పాదాలు, కడుపూ
మండి మాడుతున్నయ్
తీరా సామాన్లు దించాక
బేరం కుదరలేదు.
ఒకవరాలకుప్ప
పైకి మారాంచేస్తూ రివ్వున
కార్లో వెళ్ళిపోయింది.
దిగులుగా నిలబడ్డ కుర్రాడిని
తప్పుకోమంది మరోబస్ హారనిస్తూ
పూలవాసనా
పళ్ళవాసనా
కాఫీపొడి వాసనా
డ్రెయినేజి దుర్వాసనా
గుండెనిండా వూపిరితిత్తులనిండా
దండిగా కమ్ముకున్నయ్
గ్లాస్కోమల్లు పంచెలు చొక్కాలు
విసురుగా కదులుతున్నయ్
టెరిలిన్ పాంటులూ షర్టులూ
ఘర్మానికి, చెర్మానికి అంటుకున్నయ్
బ్రాలు, బ్రీఫ్‌లూ
చెమటతడికి హత్తుకుపోయాయ్
ఇవేవీ చూడలేదు కుర్రాడు
మినీస్కర్టు విచ్చుగ తె
నూడ్ శిశువూ చేస్తున్న
నిరాహారదీక్ష వాడికడగంటపడింది
"ఒక్కసారి నన్ను విడువుడు
మనసార యేడ్చివైతు
అనుకున్నాడు కుర్రాడు.
మనిషి కదిలాడు
మానవత కదిలింది
కదలనంది కారునలుపు దానవత.

టి. రాఘవేంద్రరావు

గింతలు పెడ్తాను..." రాజు అన్నాడు.

"కాదు...మొహంలో మొహం పెట్టనిస్తానా... నా పైట కొంగులేదూ దాచుకోవడానికి..." మల్లి పైటకొంగును మొహంమీద వేసుకొని కొంటె చూపులు చూసింది. "ఉహూ...చూస్తాంగా... రాజు మొహంమీద కొంగును తొలగించి బుగ్గమీద చిటికె వేశాడు.

"ఫో..." మల్లి కదిలింది, రాజూ కదిలాడు భారంగా అడుగులు వేస్తూ భవిష్యత్తును ఊహించు కొంటూ.

మల్లిని ఆఖరిసారిగా కలుసుకొని వెళ్ళిన రోజు ఘటనలు రాజు మదిలో కదిలాయి. ఊహించు కొన్నది నిజం కాబోతున్నది, మల్లి నమ్మలేదు. తానే నమ్మలేకుండా ఉన్నాడు. పడవలో పెళ్లికలా వడుకొని మల్లి ఎంత ఆనందిస్తుందో. ఊరికిఊరే ఎంత సంబరపడుతుందో ఊహించు కొంటున్నాడు.

'రాజూ...' స్నేహితుడు పిలిచేసరికి లేచి అరె నీవా సత్యం కులాసా...' అని కౌగిలించుకున్నాడు రాజు.

'ఎక్కడకు వెళ్లావు రాజూ... మాటమాత్రం కూడా చెవిని వేయకుండా...' సత్యం అడిగాడు రాజు భుజాలు పట్టుకుని 'పడవ ఎక్కడిది? ఎవరిది.'?

'మనదే...నేనే సంపాదించాను... ఇకనుంచీ పిల్లాపీచూ. ముసలాముతకా అందరం నిర్భయంగా ఏరు దాటొచ్చు...ఇదంతా మల్లి చలవ...రాజు అన్నాడు.

'అయితే మల్లి...' సత్యం మొహం వాలి పోయింది.

'ఏమిట్రా ఏమయింది నా మల్లికి. త్వరగా చెప్పు సత్యాన్ని కుదిపేస్తూ అన్నాడు 'త్వరగాచెప్పు కులాసాగా ఉందా?...'

'పాపం పిచ్చిదయి పోయింది....'

'కాదు...కాదు. అలా ఎప్పటికి జరగదు...నా మల్లికే ప్రమాదమూ జరగదు..,భగవంతుడు మాకు అన్యాయం చేయడు...' రాజు ఊరివైపు పురికాడు.

మట్టి దిబ్బల్లా, పిచ్చుక గూళ్లలా ఉన్న గుడెసెల కప్పులు పొగలు కక్కుతున్నాయి. రాజు పరుగెత్తుతూ మల్లి ఒంటినిట్టాడిపాకముందు నిలబడ్డాడు. ఉచ్ఛ్వాస నిశ్వాసాలు వేడిగా వస్తున్నాయి. ఒగర్పుకు గుండె అదిరదిరి పడుతున్నది.

గుడిసెలోంచి కేకలు వినవస్తున్నాయి. ఒకేసారి ఐదారు కంఠాలు వినిపిస్తున్నాయి. ఆడమగ కంఠాలు కలగాపులగంగా. ఏమీ అర్థం కానట్లు మాట్లాడు తుంటున్నాయి. అంత కోలాహలంలోనూ మల్లిఆర్తనాదం వినిపిస్తున్నది. ఆమెగొంతు తేలిగ్గా గుర్తించాడు రాజు రెండంగల్లో వాళ్ళమధ్యకురికాడురాజు.

మలివంటి విండా బట్టలేదు. మల్లితల్లి ఇతర బంధువులు కూడా ఉన్నారు. వారిమధ్య మల్లి బలి కాబోతున్నట్లుగా ఉంది. ఒకరు జుట్టుచేతికి చుట్టుకొని గట్టిగా పట్టుకున్నారు. ఇద్దరు రెండు చేతులు పట్టుకున్నారు, నుదుటిమీద పెద్దబొట్టు. అగరు దూపం సలుమూలలా కప్పడిపోయింది.. జుట్టు విరబోసుకొని మంత్రగాని వేషంలో ఎవరో ఏదోచేస్తున్నారు. "ఇదేదో సామాన్యభూతంకాదు..' ప్రక్క వాళ్ళతో అంటున్నాడు. అతను 'నాకూ అంతుచిక్కడంలేదు..అయినా వదులుతానా? ఎంతెంత భూతాలు దెయ్యాలు నా కాళ్ళదగ్గరకు రావలసిందే. ఇదొక లెక్కా?' మీసాలుమెలేస్తూ చేతులుసాచాడు, అతని చేతిలో వరహా రాలింది. కళ్లకద్దుకొని, గర్వంగా చూసుకొంటూ బొడ్లో వేసుకొన్నాడు. మల్లి విలవిలా కొట్టుకుంటున్నది. అతను గుప్పెడు విభూతిలాంటిది మల్లి మొహం మీద విసరాడు.

రాజు ప్రళయకాల రుద్రుడే అయాడు. "ఏమిటిదంతా?" గర్జించాడు. అందరూ కళ్ళప్పగించి చూస్తూండిపోయారు.

"మల్లికి దయ్యం పట్టింది... వదిలిస్తున్నాం.." అని ఒకరు. "పాపం పిచ్చి కూడా పట్టింది...." అని ఇంకొకరు "ఎలాంటి మల్లికి ఏమి గతి పట్టింది..." అని మరొకరు ఇలా ఏమేమో అంటున్నారు.

మీ అందరికి పట్టింది... నా మల్లికి కాదు..." రాజు గుండెలు చెరువులే అయ్యాయి. మల్లి ఉన్న ఓపికంతా కూడగొట్టుకని అందరినీ విదలించి రాజు బాహువుల్లో చేరిపోయింది. గుర్తు పట్టలేనంతగా మారిపోయిన మల్లిని చూస్తూంటె అందుకు కారణమైనవారిని దంచేయాలన్నంత కసి రాజుకు కలిగింది. "మల్లీ..." ఏమిటి మల్లీ? రాజుకు దుఃఖం ఆగలేదు.

మల్లినీరాజునూ వేరుచేయాలని ప్రయత్నించాడు మల్లిమీద ఆశ పెట్టుకొన్న పెళ్ళికొడుకు. రాజు అతన్ని బలంకొద్దీ కొట్టాడు. మల్లిని చేతులమీద వేసుకొని ముందుకు సాగాడు... "పట్టుకోండి, పట్టుకోండి" అని వెనుక కేకలు,

ఆకాశం పగిలిపోయినట్లు వర్షం ప్రారంభమైంది. ఉరుములు...మెరుపులు కంపిత గర్జనలు..

"నన్ను దించు..." మల్లి అన్నది "ఫరవాలేదు నడవగలను..."

"వాళ్లు వచ్చేస్తున్నారు మల్లీ... కర్రలు పట్టుకొని వస్తున్నారు..." రాజు విసురుగా నడువబోయాడు. గతుకుల బాట నీటితో నిండినందున అడుగు తడబడుతున్నది. మల్లిని దించాడు,


"పద పరుగెడదాం... పడవ తెచ్చాను...."

"పరుగెత్తవద్దు... వాళ్ళను చూసి భయపడతావేం... పారిపోతే తరమాలనిపిస్తుంది... నిలబడి ఎదుర్కోవాలి..." రాజు చేయి పట్టుకుంది. "మొత్తానికి సాధించావు... రాజూ నాకు చాలా గర్వంగా ఉంది... చిరకాలం నీపేరు చెప్పుకుంటారు రాజూ..." పరుగెత్తుకువస్తున్న వాళ్ళను సత్యం ధైర్యంగా ఆపి ఏమేమో చెబుతున్నాడు. వాళ్ళచేతులు వాలాయి... ఊరిలోని చిన్నా పెద్దా అందరూ అంత వర్షంలోనూ గుమికూడారు. కొందరు ఉత్సాహంగా గంతులు వేస్తున్నారు. ఏటి దిక్కుగా పరిగెడుతున్నారు కొందరు. అడుగులో అడుగు వేసుకుంటూ మల్లికి ఆసరాగానిలబడి నడుస్తున్నాడు రాజు.

"ఏమిటి మల్లీ... ఇదంతా" రాజు బాధగా అన్నాడు. "ఎలాఅయిపోయానో" "అర్థంకాలేదా.. నీకు ఆ నాడు ఇచ్చిన మాట నిలబెట్టుకోడానికి... అతనితో నా వివాహం కాకుండా ఉండడానికి నాటకం ఆడాల్సి వచ్చింది...." మల్లి అనిర్వచనీయమైన ఆనందాన్ని అనుభవిస్తున్నట్లు చెప్పింది.

"ఏమి నాటకమో... నరకం అనుభవించావు..

( మిగతా 46 వ పేజీలో )



(44 వ పేజీ తరువాయి)

కొన్ని క్షణాలపాటు చూసి భరించలేకపోయాను. ఇన్నాళ్ళుగా అగ్నిపరీక్షలకు గురయ్యావు... మల్లీ.. నీవు నిజంగా దేవతవు .. నాకోసం ఎంత శిక్ష అనుభవించావు మల్లీ... నీ విన్ని బాధలు పడడానికి కారణం నేను... ఈ పాపమంతా నాకు..." రాజుని మరి మాట్లాడనివ్వలేదు. నిండుగా అతని మొహంలోకి చూసి నవ్వింది. వర్షం జోరు తగ్గి వన్నీటి జల్లులా పడుతున్నది. రాజు మల్లికి పడవను చూపించాడు. "అబ్బ ఎంతబావుంది...." మల్లి అన్నది.

"నీ కంటే బావుందా." రాజు అన్నాడు.

"ఇంకా నీ కంటికి బాగానే కనబడుతున్నానా ? కరిగిపోయిన మాంసం...ఇంకిపోయిన రక్తం... ఎముకల గూడుపై నామమాత్రంగా కప్పుండిపున్న ఈ శరీరం అందమంతా కరిగిపోయింది." మల్లి బాధపడుతుంది.

"మల్లీ... ఏమిటా మాటలు నీవు నాకు ఎప్పుడు ఒకలానే అవిపిస్తావు నాకు కావలసింది నీమనస్సు రాజు మాటలకుమల్లికిఏనుగుబలం వచ్చినట్లయింది, "రాజూ..." అంటూ అతని చేతిని గట్టిగాపట్టుకుంది. ఏరు నిండు గర్భిణిలా పారుతుంది. ప్రకృతి శ్రావ్యసంగీతం వినిపిస్తున్నది. జడివానలో చిరుగాలిలో పక్షుల గుంపులు సాగిపోతున్నాయి. తూర్పు దిక్కున ఇంద్రధనస్సు పందిరివేస్తున్నది.

"చెల్లీ..." సత్యం పిలిచాడు. "ఎంత కఠిన వ్రతం పూనావమ్మా... మనసిచ్చి పుచ్చుకొన్న వాడికోసం ఇన్నాళ్ళుగా అసిధారావ్రతాన్ని సాగించి జయించిన నిన్ను చూస్తే గర్వంగా వుంది. మన ఊరికే గర్వకారణం మీ తపస్సు ఫలించింది.... ఆదర్శ జంటగా పిల్లపాపలతో పేయేళ్లు సుఖంగా ఉండండి" అతని కళ్ళలో నీరు కదిలింది అతని కళ్ళలోనే కాదు అర్థమయిన ప్రతివారి హృదయాలు ఏడ్చినాయి. అంతగా ప్రేమించు కొన్న జంటను చూసి కొందరు అసూయపడ్డారు. పిల్లలు పడవను చూసి కేరింతలు కొడుతున్నారు. తమ వంతే తమనుఎక్కించుకోమని గోలపెడుతున్నారు. "ఈ పడవ మనందరిదీను..." మల్లి అన్నది.

"అందరిదేగానీ ఇవాళగాదు రేపటినుంచి ... ఇవాళ మీరిద్దరూ ఇన్నాళ్లుగా దాచుకున్న కబుర్లు చెప్పుకొండి..." సత్యం అంటుండగా మల్లితండ్రి కళ్లొత్తుకొని మల్లి, రాజు చేతులు కలిపి ఆశీర్వదించాడు.

పదండి పదండి మధ్యలో మనమెందుకు పానకంలో పుడకల్లా... ఎవరో హాస్యం వలికారు. కొందరి నవ్వులుకలసి వింత ధ్వని కలిగించాయి. అందరూ ఊరువైపు కదిలారు.

రాజు మల్లి ఒకరి మొహాల్లో ఒకరు గర్వంగా చూసుకొంటున్నారు. అందాల పడవను కెరటాలు సున్నితంగా ముద్దిడిపోతున్నాయి. కోకిలమ్మమంగళ గీతం పాడుతున్నది.

★

# ప్రశ్నలు సమాధానాలు!

## వాసిరెడ్డి సీతాదేవి

చక్రవర్తుల వెంకటేశ్వరరావు, ఏలూరు.

ప్ర: నేటిస్త్రీలు చాలామందిపురుషులతోపేమూ సమానమేయని అన్నిరంగాల్లోనూ ముందుకువచ్చి పవిత్ర భారత స్త్రీయొక్క గౌరవాన్ని మంటగలుపుతున్నారంటాను. అటువంటి అజ్ఞానంగా ప్రవర్తించే స్త్రీలపై మీ అభిప్రాయం ఏమిటి?

స: మీ ఇంటి పేరు మార్చుకొనేదాకా నే చెప్పినా మీకు మింగుడు పడదండి "చక్రవర్తుల వెంకటేశ్వరరావుగారూ!"

ఏ. మధు, విజయవాడ.

ప్ర: మీరు వ్రాసిన "వైతరణి" అను నవల మాతృక 'ఆమె కోసం' అనే నవల అని అనుకుంటున్నాను. అటుల అయినచో పేరు మార్చి కొన్ని పాత్రలు తీసివేశా రెందుకు? అవి ఏమిటంటే'ఆమె కోసం'లో నలుగురు అన్నలు అయితే "వైతరణి" లో ముగ్గురు అన్నలుగా వ్రాసినారు. ఈరెండు నవలలూ ఒకటేనా లేక వేరు వేరు వేనా అని నాసందేహం; మీరేమంటారు.

స: 'ఆమెకోసం' కాదు 'ఆమె. లోకం' అని చిన్నకథ. అది 1955 లో రాశాను. చాలా మంది ఆ ఇతివృత్తాన్ని నవలగారాస్తే బాగుంటుందని సలహా ఇచ్చారు. వైతరణి ఇతివృత్తం కొంత వరకు 'ఆమె - లోకం' అనే కథకు దగ్గిరగా వుంది. వైతరణిలో కూడా నలుగురు అన్నలు వున్నారు. మరోసారి చదవండి.

జి. అరుణ, దొడ్డిచింతల.

ప్ర: దేవుడు వున్నాడా లేడా? లేకుంటే దేవుడు అనే పదం ఎప్పుడు ఎలా ప్రచారంలోకి వచ్చింది? నేటి సమాజంలో దేవుడిపై జరిగే ప్రచారంలోనూ, ఆచార వ్యవహారములలోనూ, స్త్రీల పాత్ర ఎంత? దేవునిపై మీ నిత్య ఆరాధనలు లేవా? ఉంటే ఏవి?

స: 'ఉన్నవాడు' నేను లేడంటే పోతాడా ఒక వేళపోయాడో వాడు దేవుడేకాదు. అది మానవుడు తను అర్థంచేసుకోలేని భౌతిక శక్తుల్నే దేవుడు అన్నాడు. ఇందులో మాత్రం స్త్రీలుముందు వరుసలోనేఉన్నారు. అందుక్కారణం శాస్త్రవిజ్ఞానం లోపించడమే; లేవు.

రంకిరెడ్డిరామం తాడేపల్లిగూడెం.

ప్ర: (1) మానవజీవితంలో తల్లాలేక పెళ్లామా ఎవరికెంత ప్రాధాన్యం ఇవ్వాలి?

స: కొడుకు తల్లితండ్రికి పెళ్లాం, ప్రాధాన్యం ఒకర్ని అడిగి యిచ్చేదికాదు. వాళ్ళనే అడిగి చూడండి. ఆరు నెల్లో తిరుపతి వెళ్ళకుండానే మీకుఫలితం దక్కుతుంది.

ప్ర: (2) వరకట్నం నిషేధంపై మీ అభిప్రాయం తెలియ జేస్తారా

స: నా అభిప్రాయం తర్వాత చెబుతాగాని ముందు ఇది చెప్పండి. మీబాబు మిమ్మలి మార్కెట్లో పెట్టలేదుగదా?

కె. రాజ్యలక్ష్మి, వట్లూరు.

ప్ర: మానవ జీవితంలో మనిషికీ మనిషికీ మధ్యన క్రోధంద్వేషం, పగ, అసూయా మొదలగునవి ఎందుకున్నాయి? కేవలం మానవుడు తనంతట తాము సృష్టించు కొన్నారా లేక....

స: మధ్యలో భగవంతుడెందుకు లాక్కొస్తావ్; మనలోమాట; ఎవడమ్మా ఆదుర్మార్గుడూ; లేకపోతే అన్నీ నువ్వు సృష్టించుకొన్నవేనాచెల్లీ;

యం. శేఖర్ రెడ్డి, జమ్మలమడుగు.

ప్ర: నేటి యువకుల ప్రధాన కర్తవ్యం ఏమిటి తెలియచేస్తారా?

స: యువకుల కర్తవ్యం ఏమిటో తెలుసుకోవటమే;

టి. వి. వి. మహేశ్వరరావు మునగపాక.

ప్ర: (1) చదువుకున్న స్త్రీలు ఎక్కువగా తమ అహంభావాన్ని. గర్వాన్నీ ప్రకటిస్తారు ఎందుకనీ?

స: మరి చదువుకోనివాళ్ళో?

ప్ర: (2) ఆడవారు ఆభరణములు ధరించుట ఎందుకొరకు? అందముగా కన్పించుటకా? గొప్పతనమునకా?

స: రెంటికీ;

ప్ర: (3) మానవత్వానికీ మంచితనానికీ గల తేడా ఏమిటి?

స: రెండూ ఒకటే.